మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 18 డిసెంబరు 2023 పేజీలు 8

# పెన్షనర్స్‌కు అండగా ఉంటా

**- ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పెన్షనర్స్ కు అండగా ఉంటా అని, మీకు సంబంధించిన ఏ సమస్య అయినా నిరభ్యంతరంగా నాకు చెప్పవచ్చు అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పెన్షనర్స్ కి తెలిపారు. ఆదివారం టీఎన్జీవో భవన్లో జరిగిన ప్రపంచ పెన్షనర్స్ దినోత్సవం పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వర్గానికి సంక్షేమం ఫలాలు అందించాలనే సంకల్పం తో ప్రజా ప్రభుత్వం ఉంది అని ఆయన చెప్పారు. ఈ వయస్సు లో మీరందరూ సంతోషంగా ఉండాల్సిన సమయం అంతేకాని, సమస్యలతో సతమతం కావడానికి కాదు అని ఆయన చెప్పారు. కాబట్టి మీకు ఉన్న ఏ సమస్య అయినా నా పరిధిలో పరిష్కారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అధ్యక్షుడు సాయిలు గౌడ్, కార్యదర్శి కె.బాలకిషన్, టి రాజేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బి ప్రభాకర్, పి.విష్ణువర్ధన్ మరియు పెన్షనర్స్ పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ఆత్మ స్థైర్యం పెంపొందిస్తాయి

**- ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి, ఆత్మ స్థైర్యం పెంపొందిస్తాయి అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఆదివారం మహబూబ్ నగర్ క్రీడా మైదానంలో జరిగిన జి రాజేంద్రప్రసాద్ స్మారక అథ్లెటిక్ పోటీలలో ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతుల ప్రదానోత్సవం చేసారు. అనంతరం 10 కిలోమీటర్ల పరుగు పందెం పోటీలను ప్రారంభం చేసి ప్రసంగించారు. ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఆటలు ఎంతో మేలు చేస్తాయని, క్రీడలు ఆలోచనా శక్తి ని పెంపొందిస్తాయి అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఉన్నత స్థాయికి ఎదగాలి అని క్రీడాకారులకు ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడలకు సముచితమైన స్థానం కల్పిస్తుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జి శరత్ చంద్ర, ఆనంద్ కుమార్, సాధీక్ అలి, శ్రీనివాస్, నర్సింహా, సునీల్ కుమార్, రమేష్ కుమార్ మరియు క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్ లను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంబల్ల సుధాకర్ హైదరాబాద్ లోని తమ తమ నివాసాలలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు, కల్వకుర్తి ఎమ్మెల్యే గా కసిరెడ్డి నారాయణ రెడ్డి గెలిస్తే తలనీలాలు సమర్పిస్తనని తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి కి మొక్కుకున్నాట్లు సుధాకర్ తెలిపారు. ఎమ్మెల్యే గా కసిరెడ్డి గెలుపొందడం పట్ల వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని తలనీలాలు సమర్పించుకోవడం జరిగిందని సుధాకర్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సామ శేఖర్, దున్న సురేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రవి నాయక్





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామిని ఆదివారం జిల్లా కలెక్టర్ రవి నాయక్, సతీమణి కుమారులు, కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయానికి చేరుకొని కొండపై గల ముఖ ద్వారం వద్దకు రాగానే ఆలయ మర్యాద లో భాగంగా జిల్లా కలెక్టర్ దంపతులకు ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి అర్చకులు మంగళ వాయిద్యాలు నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా స్వామివారి ప్రధానాలయంలో శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు జిల్లా కలెక్టర్ దంపతులకు కుమారులకు ఆశీర్వచనాలు అందించారు. అక్కడి నుంచి నేరుగా ఉద్దాల మండపానికి చేరుకొని స్వామివారి పాదుకలను తాకి పునీతులయ్యారు జిల్లా కలెక్టర్ వెంట, తహసిల్దార్ సి ,కృష్ణయ్య మండల గిర్దవర్లు తిరుపతి, శశికిరణ్ ఆలయ సిబ్బంది శివానంద చారి ,శ్రీకర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ సమస్యలను పరిష్కరిస్తాను

**- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**





**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** డిసెంబర్ 17 పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17న శ్రీ సత్య సాయి మందిరంలో అధ్యక్షుడు బి.గోపాలం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై మాట్లాడుతూ... పెన్షనర్స్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మా అమ్మ కూడా ఒక పెన్షనర్ అని, నాకు మీ యొక్క బాధలు బాగా తెలుసునని, మీ కొరకు ఏ సహాయం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నానని, మీరందరూ నేను ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు పనిచేయాలని, మీ దీవెనలు అవసరమని ఆయన తెలుపుతూ ,మీ భవన నిర్మాణం కొరకు ఒక నెల లోపల మక్తల్ పట్టణంలో మీకు రెండు వందల గజాలు స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇస్తున్నాను అని అన్నారు. అధ్యక్షుడు బి.గోపాలం మాట్లాడుతూ డీఎస్ .నకార ఇండియాలోని పెన్షన్ దారుల కొరకు ,పదవి విరమణ పొందిన తర్వాత వారికి గౌరవము ,మర్యాదలకు హామీ కొరకు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా , 1982 డిసెంబర్ 17న సుప్రీంకోర్టు కీలకమైన తీర్పులిచ్చిందని ,ఆ రోజు నుండి ప్రతి సంవత్సరము 1983 డిసెంబర్ 17 న పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని , పెన్షనర్స్ అనుభవం గల మేధావులు గా రాణించారని వారి సలహాలు సూచనలు ప్రభుత్వానికి అవసరమని ఆయన తెలిపారు. పింఛన్ అనేది ఒక బహుమానం కాదని, యజమాని యొక్క తీపి సంకల్పము, గతంలో అందించిన సేవలకు చెల్లింపులు ,ఇది సామాజిక ఆర్థిక న్యాయం, ప్రాథమిక హక్కు అని ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అధ్యక్ష కార్యదర్శులు బి. గోపాలం ,బి. భాస్కర్అందజేశారు .అలాగే 100 మంది పెన్షనర్లు ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం బి. భాస్కర్ ,కోశాధికారి సిద్ధి లింగయ్య ,ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాష్ ,జి .నాగప్ప, బి. సంజన ,విద్యావతి ,నర్సమ్మ, నారాయణరెడ్డి ,చందులాల్, కనకప్ప ,రామలింగప్ప, కృష్ణయ్య ,తులసప్ప ,గోవింద్, రాఘవేందర్ రావు, సయ్యద్ మౌలానా ,మల్లికార్జున్, హేమలత, కొంతమంది రిటైర్డ్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

# కిరాణంలో చోరీ

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పురుషోత్తం కిరాణంలో శనివారం రాత్రి దొంగతనం జరిగినట్లు గుర్తించారు ప్రతిరోజు మాదిరిగానే ఆదివారం ఉదయం పురుషోత్తం షాపు తీయగా షెటర్ కు పక్కన ఉన్న తలుపు తీసి అందులో ఉన్న 20వేల నగదు 15వేల విలువగల సామాన్లు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు పరిశీలించారు మెయిన్ రోడ్డుపై ఉన్న షాపులోనే చోరికి దొంగలు ప్రయత్నించగా మళ్లీ ఇతర షాపుల్లో సైతం దొంగతనాలు జరిగే అవకాశం ఉందంటే మోసాన్ని పలువురు షాపు యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రాత్రి సమయంలో సైతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తే ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా ఉంటాయని వ్యాపారులు గ్రామస్తులు కోరుతున్నారు.

## మంత్రి కొండా ను కలిసిన కల్వరాల నరసింహ

**వీపనగండ్ల (మేజర్ న్యూస్) :** అటవీ పర్యావరణ. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను ఆదివారం కొల్లాపూర్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కలిశారు. హైదరాబాద్ లో మంత్రికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన చిన్నా రెడ్డి



**వనపర్తి :** వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన రొయ్యల శివన్న కూతురు పావని మరణించడం జరిగింది .ఈ విషయం తెలుసుకున్న ఎఐసిసి కార్యదర్శి మాజీ మంత్రివర్యులు చిన్నారెడ్డి వారి స్వగ్రామమైన పెద్దగూడెం వెళ్లి పావని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది అలాగే వారి తల్లిదండ్రులకు ఓదార్చి నేడు జరగలిసిన కార్యక్రమాలకు కావలసిన ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ వనపర్తి మండలం మరియు పెద్దగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించడం జరిగింది.

## నేడు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**అచంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికీ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు రావాలని కోరారు సమావేశానికి ముఖ్యఅతిథిగా నల్లమల ముద్దుబిడ్డ డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ హాజరవుతారని తెలిపారు సమావేశాన్నీ హాజిపుర్ గ్రామంలోని కృష్ణ రెడ్డి రైస్ మిల్ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

## క్రిస్మస్ పండుగకు సెలవు దినాలు పెంచాలి

చిన్న చింతకుంట మేజర్ న్యూస్ : క్రిస్మస్, సంక్రాంతి సెలవులను రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ అకడమిక్ క్యాలెండర్ లో పొందుపరిచింది. రాష్ట్రంలో పాఠశాలలకు ఈనెల 23 నుంచి క్రిస్మస్ సెలవులు, జనవరి 10 నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభంకానున్నాయి. క్రిస్మస్ సెలవులు డిసెంబర్ 23 నుంచి 30 వరకు ఉంటాయి. ఈ సెలవులు క్రిస్టియన్ మిషనరీలకు మాత్రమే వర్తిస్తాయి. సంక్రాంతి సెలవులు జనవరి 10 నుంచి 15 వరకు ఉంటాయి. మిషనరీ పాఠశాలలు మినహా మిగిలిన పాఠశాలలకు ఇవి వర్తిస్తాయి అని ప్రభుత్వం తెలియజేస్తుంది.అయితే కొంతమంది దళిత క్రైస్తవుల పిల్లలు గురుకుల హాస్టలలో, గవర్నమెంట్ ఎస్సీ,బీసీ హాస్టల్లో కూడా చదువుతున్నారు, ఆ విద్యార్థులకు కూడా దసరా, సంక్రాంతి పండుగ సెలవు దినాలు ఉన్నటే ఈ క్రిస్మస్ పండుగకు కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక వారం ముందే సెలవులు ఇచ్చేవారు కానీ కొత్త రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ (తెరాస) ప్రభుత్వం ఆ సెలవులను కాస్త ఇవ్వకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లల ప్రేమను నోచుకోలేని పరిస్థితి నెలకొల్పిందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరి ఈమధ్య కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి విద్యార్థుల పట్ల విద్య సంస్థ పట్ల ఎంతో శ్రద్ధ తీసుకుంటుంది అందుకు సంతోషం అయితే దసరా సంక్రాంతి వివిధ పండుగలకు సెలవులు ఇచ్చినట్టుగానే ఈ క్రిస్మస్ పండుగ కూడా ఒక వారం ముందునుంటే సెలవులు ప్రకటిస్తే అందరిలాగే మా పిల్లలతో మేము కూడా పండగ సంతోషాన్ని అందరితోపాటు మా పిల్లలకు కూడా పంచాలని ఆశపడుతున్నాం అందుకే తెలంగాణ రెండవ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి, జిల్లా విద్యాధికారులు దయచేసి వివిధ హాస్టల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల బాధను అర్థం చేసుకొని క్రిస్మస్ పండుగకు కూడా సెలవులు వారం రోజుల ముందు నుంచి ప్రకటించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో రిటైడ్ కావాల్సిందేనని తెలిపారు విశ్రాంత ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుతామని ప్రభుత్వం ఉద్యమంలో ఉన్నప్పుడు వారి సేవలను ప్రజల కొరకు అంకితం చేశారు ఉద్యోగ విరమణ అనంతరం వారి హక్కులను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఉద్యోగికి ప్రభుత్వపరంగా రావాల్సిన అన్ని బెనిఫిట్స్ను సకాలంలో అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గంలో ఏ ప్రభుత్వ ఉద్యోగికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ విధులను నిర్వర్తించుకోవాలని సూచించారు కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

## ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయిలో పని చేయాలి




**దేవరకద్ర మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ప్రతి ఒక్కరు కూడా క్షేత్రస్థాయిలో పని చేయాలి అని మహబూబ్నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకుర్ పవన్ కుమార్ రెడ్డి. దేవరకద్ర నియోజకవర్గ బిజెపి నాయకులు కొండ ప్రశాంత్ రెడ్డి లు అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పవన్ కుమార్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసినటువంటి దేవరకద్ర నియోజకవర్గం బిజెపి కార్యకర్తల సమీక్ష సమావేశంలో బిజెపి కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ. ఈసారి వచ్చే ఎంపీ ఎలక్షన్లో సర్పంచుల ఎలక్షన్లలో ఎంపీటీసీలు వార్డు మెంబర్ల ఎలక్షన్లో ప్రతి బిజెపి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేసే బిజెపి నాయకులను గెలిపించుకోవాలని వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో బిజెపి పార్టీని గెలిపించుకొని అధికారంలోకి రావాలని వారు అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఇప్పటినుండే కష్టపడి పని చేస్తేనే. గుర్తింపు ఉంటుంది బిజెపి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రతి గ్రామం గ్రామంలోని వివరిస్తూ తెలుపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం బిజెపి కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరా పై అవగాహన



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని దౌదర్ పల్లిలో జిల్లా ఎస్పీ శ్రీమతి రితిరాజ్ ఆదేశాల మేరకు ఎస్సై సుకూర్ అధ్వర్యంలో షి టీమ్, పోలీస్ కళాబృందం వారు ప్రజలకు, యువకులకు రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రహదారుల పై వాహన దారులు ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఉచితాలకు మోసపోవద్దన్నారు. అలాగే గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానం ఉన్నా వెంటనే పోలీసులకు సంచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల మహిళలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, జరిగే నష్టాల గురించి కళాకారులు పాట రూపంలో తెలియజేశారు. ఎవరైన మొబైల్స్ ను పోగొట్టుకున్నాప్పుడు సిఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం గురించి వివరించారు. షీ టీం సభ్యులు మాట్లాడుతూ ఎవరైనా మహిళలు, విద్యార్థినీ లు వేధింపులకు గురైతే పోలీస్ షీ టీం నెం 8712670312 కు ఫోన్ లేదా వాట్సప్ మెస్సేజ్ ద్వారా సమాచారం అందిస్తే వేధింపులకు గురి చేసే వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ప్రస్తుతం జరుగుతున్న పోకడలపై పాటల రూపంలో మాటల రూపంలో అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో హెడ్ కానస్టేబుల్ రాధమ్మ, షి టీమ్, కళా బృంద%శీ% సభ్యులు, హన్మంతు, కృష్ణ, రామాంజనేయులు, బరోసా సిబ్బంది పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వృద్ధులకు బెడ్ సీట్ల, ఆహారం పంపిణీ



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** కవి, రచయిత అస్కాని నరసింహ సాగర్ వర్ధంతిని పురస్కరించుకొని వృద్ధులకు బెడ్ షీట్లను, భోజన సదుపాయాన్ని ఆయన కుటుంబ సభ్యులు కల్పించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని మూసాపేట గ్రామానికి చెందిన ఎడారి పూలు పుస్తక రచయిత, సీనియర్ తెలుగు పండిట్ ఆస్కాని నరసింహసాగర్ 21 వ వర్ధంతి సందర్భంగా జడ్చర్ల లోని ప్రశాంత్ నగర్ లో గల వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు ఆయన కుమారుడు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, తన సతీమణి మాధవి తో కలిసి వృద్ధులకు బెడ్ షీట్లు పంపిణీ చేయడంతో పాటు భోజన సదుపాయం సైతం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసాన దశలో ఉన్న పెద్ద వారిని వదిలివేయడం తగదని, వారికి వారి సంతానం కడదాక చేదోడు వాదోడుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ప్రభుత్వాలు వృద్యాప్య పింఛన్లు పెంచి మరీ ఆదుకోవాలని చూడటం ముదావహం అన్నారు.

# ఆన్‌లైన్‌లోన్ యాప్‌ల వలకు చిక్కి మోసపోవద్దు

## జిల్లా ఎస్పి ఎన్. కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17)ః అత్యాశతో ఎక్కువ డబ్బు పొందాలనే ఆలోచనతో ఆన్‌లైన్ లోన్ యాప్‌ల వలకు చిక్కి.. తీవ్రమైన మానసిక వేదనలకు గురి కావద్దని తము ఇబ్బంది పడటమే కాకుండా కుటుంబాన్ని ఇబ్బందుల పలు చేయవదని జిల్లా ఎస్పి ఎన్. కోటిరెడ్డి తెలిపారు. సైబర్ నేరం జరగగానే తక్షణమే హెల్ప్ లైన్ నెంబర్లకు 1930 కాల్ చేయండి మరియుూఇఖ్కలో వెంటనే పిర్యాదు చేయాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే మోసపోతారని కొత్త కొత్త పద్ధతులతో సైబర్ నేరాలు జరుగుతున్నాయని, ఓటీపీ, సీవీవీ, బ్యాంక్ వివరాలు ఇతరులకు చెప్పవద్దని, సైబర్ నేరగాళ్ళు ముందు గా నమ్మించి, అట్టి యాప్‌లకు యువకులను బానిస చేసి వారి నుండి డబ్బులు దండుకుంటారు అనే విషయాన్నీ యువకులు గ్రహించాలని ఎవ్వరు కూడ ఈజీ మనీకీ అలవాటు పడవద్దు అని కష్టపడి పని చేయాలనీ జిల్లా తెలలిపారు. గుర్తింపు లేని ఆన్‌లైన్ యాప్‌ల వలకు చిక్కి అప్పులు తీర్చలేక కొందరు ప్రాణాలు తీసుకుంటుంటే, మరికొందరు తీవ్రమైన మానసిక వేదన అనుభవిస్తున్నవారు. ఆర్థిక కష్టాల నుంచి బయటపడేందుకు, జల్సాలకి అలవాటు పడి, వ్యసనాలకి బానిసై కొందరు ఈ లోన్ యాప్ ఊబిలో చిక్కి ప్రాణాల మీదకు తెచ్చుకుంటు న్నారు. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులను యుట్యూబ్ ఇన్‌స్టాగ్రామ్ ఫేస్బుక్ వంటి సామాజిక



మాధ్యమాలలో యాడ్‌ల ద్వారా కూడా లోన్స్ తీసుకునేలా ప్రోత్సహిస్తు న్నారు.. ఆ వలలో పడి మోసపోకండి. రుణ యాప్‌ల్లో చాలా వరకు ఆర్‌బీఐ నిబంధనలకు విరుద్ధగా ఉన్నాయని, ఆర్బీఐ వద్ద నమోదు కాని యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోవొద్దని సూచిం చారు. ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు ఎట్టిపరిస్థితుల్లో ఎవరికి ఇవ్వరాదని, లోన్ యాప్‌ల వలన ఫోన్ లోని వ్యక్తిగత, విలువైన సమాచారం, ఫోన్ కాంటాక్ట్స్, ఫోటోలు తీసుకుని ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. సకాలంలో చెల్లించకపోతే వడ్డీ 2, 3 రెట్లు ఎక్కువగా వసూలు చేస్తారు. లోన్ యాప్‌ల బెదిరింపులు, నోటీసులకు బాధితులు భయపడకుండా ధైర్యంగా ఉండాలని, మిత్రులు, బంధువులకు సమస్య గురించి వివరించాలన్నారు. వేధింపులకి గురి చేస్తున్నట్లు ఆధారాలను సేకరించి పోలీసుల దృష్టికి తీసుకెళ్లడం మంచిదన్నారు. అపరిచితుల ఫోన్ కాల్స్, సంబంధం లేని మెసేజ్ లింకులు తెరిచి చిక్కుల్లో పడుతున్నారు. అవగాహన ఉన్న వారు తక్షణం స్పందించి పోలీసులు లేదా హెల్ప్ లైన్ నంబర్లకు సంప్రదించాలని తెపపారు.

# 23న జిల్లా యువజనోత్సవాలు

## జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బల రామ రావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః యువజన సర్వీసుల శాఖ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు ఈ నెల 23న, ప్రారంభమవుతాయని ఆ శాఖ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బల రామారావు తెలిపారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేస్తూ, జిల్లా స్థాయి సాంస్కృతిక ఉత్సవాల కింద, అనేక అంశాలలో యువజనులకు పోటీలు నిర్వహించనున్నట్టు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ - మల్కాజిరి జిల్లాకు సంభందించిన కళాకారులైన యువతి, యువకులకు ఈ క్రింది అంశాలలో పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఇందులో ముఖ్యంగా, జానపద నృత్యం - సమూహం, జానపద నృత్యం వ్యక్తిగత, జానపద పాట - సమూహం, జానపద పాట- వ్యక్తిగతం,లైఫ్ స్కిల్స్ కాంపోనెంట్ -కథా రచన, పోస్టర్ మేకింగ్, ప్రకటన, ఫోటోగ్రఫీ పోటీలోని ప్రతీ అంశంలో విజేతలను నిర్ణయించి మొదటి స్థానం పొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. ఈ పోటీలో 23 న, జరుగుతాయన్నారు. ఈ



పోటీలో పాల్గొనే యువ కళాకారులు మేడ్చల్ - మల్కాజిరి జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. అలాగే, ఈ జిల్లా స్థాయి పోటీలు జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి మీటింగ్ హాల్లో జరుగుతాయన్నారు. పోటీలలో పాల్గొనే యువతీ యువకులు వయస్సు పోటీ నిర్వహించు నాటికి 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాలలోపు ఉండాలని, పోటీలో పాల్గొనే అంశానికి సంబంధించిన సామగ్రిని సంబంధిత యువ కళాకారులు తమ వెంట తెచ్చుకోవాలన్నారు. జానపద నృత్యము బృందంలో 10 మంది సభ్యుల బృందం 15 నిమిషాల గరిష్ట కాలపరిమితి మించకుండా ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. సీడీ లను పెన్ డ్రైవ్ లు గాని అనుమతించబడవని తెలిపారు. జానపద పాటల బృందం 10 మంది కంటే ఎక్కువ ఉండరాదన్నారు. రికార్డు చేయబడిన సీడీలను, పెన్ డ్రైవ్‌లు గాని అనుమతించబడవని కూడా ఆయన పేర్కొన్నారు.

# కల్వకుర్తి ఎమ్మెల్యేకు కడ్తాల్ ముస్లీం, మైనార్టీల శుభాకాంక్షలు



కసిరెడ్డిని సత్కరిస్తున్న ముస్లీం, మైనార్టీలతో మండల కోఆప్షన్ సభ్యులు జహంగీర్‌బాబా

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17): కల్వకుర్తి శాసనసభ్యులుగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆదివారం కడ్తాల్ మండల ముస్లీం, మైనార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్న ముస్లీం, మైనార్టీలు కసిరెడ్డిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగీర్ బాబా, మసీద్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్, ఉపాధ్యక్షుడు జావిద్, కాంగ్రెస్ నాయకులు జహంగీర్‌అలి, అహ్మద్ జాని, మైనారిటీ నాయకులు లాయక్ అలి, అబ్దుల్ వహబ్, గౌస్, ఇమ్రాన్, లతీఫ్, నిజాం, సాదిక్, రహీమ్, మహబూబ్ అలీ, హమీద్, రఫీక్, వాజెద్, నదీమ్ రహమత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్ర ముగ్దులను చేసిన చిన్నారుల నృత్య ప్రదర్శన

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17) : ఆదివారం ఆసీఫ్‌నగర్‌లోని సూరజ్ గార్డెన్ ఫంక్షన్‌హాల్లో శ్రీ హరి హరపుత్ర అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో ప్రణవి నిత్య శ్రీ అయ్యప్ప స్వామి చరిత్ర మీద నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ నృత్యప్రదర్శనలో చిన్నారులు ఎంతో నైపుణ్యంతో నృత్యాన్ని చేస్తుండటంతో అక్కడ ఉన్న వారు చిన్నారుల నృత్యా నికి మంత్రముగ్దులయ్యారు.



# ప్రారంభమైన గోదాదేవి ధనుర్మాస వ్రత దీక్షలు

## దేవునిపడకల్ సర్పంచ్ కాడమోని శ్రీశైలం




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 17) : మండల పరిదిలోని దేవుని పడకల్ గ్రామంలో వెలసిన వేంకటేశ్వర స్వామి గోదాదేవి ధనుర్మాస వ్రతదీక్ష ఉత్సవాలు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయని దేవునిపడకల్ సర్పంచ్ కాడమోని శ్రీశైలం తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుండి వచ్చే నెల 15వ తేదీ వరకు జరుగుతాయ ని సర్పంచ్ శ్రీశైలం తెలిపారు. ఈ ఉత్సవాలు పూర్తి అయ్యే వరకు స్వామి వారి అలంకరణ కోసం 15 వేల రూపాయల తన స్వంత ఖర్చుతో ప్రతిరోజూ పూలు తెప్పించి స్వామి వారి సేవకు అందజేయడం జరుగుతుందని సర్పంచ్ శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామాచారి, పద్మనాభం, ఆలయ ఉద్యోగి ఆంజనేయులు, పాల్గొన్నారు.

# గృహ ప్రవేశ కార్యక్రమం పాల్గొన్న దోమ కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు మాలి విజయ కుమార్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః దోమ మండల పరిధిలోని గుముడల్ గ్రామంలో మాజీ సర్పంచ్ దోకురి వెంకటయ్య సోదరుడి డోకూరి రామయ్య, గ్రామ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డోకురి శివ .గృహప్రవేశ వేడుకలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మల్లా రెడ్డి ,మాజీ ఎంపీటీసీ బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాండురంగారెడ్డిని పరామర్శించిన స్పీకర్ ప్రసాద్ కుమార్



మోమిన్‌పేట్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17)ః మోమిన్‌పేట్ మండల పరిధిలోని మల్లారెడ్డి గూడలో ఇటీవల పాండురంగారెడ్డి కుమారుడు అభిలాష్ రెడ్డి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను అసెంబ్లీ స్పీకర్, ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుబూతి తెలుపుతూ తమ ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరోత్తం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్, గ్రామ సర్పంచ్ రాజశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
ఫోటో రైటఫ్ః17వికెబిడి14...

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

పూడూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఓ ఇల్లు దగ్ధమైన ఘటన మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలో చోటుచేసు కుంది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. స్థానికులు మరియు ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం... చాకలి రాజు (38) వ్యవసాయ కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే ఉదయం 9 గంటలకు పొలం పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధమైందని పక్కింటి వారు



దగ్ధమైన ఇంటి పరికరాలు

ఫోన్ చేసి చెప్పడంతో హుటాహుటిన ఇంటికి వచ్చి చూడడంతో విలువైన వస్తువులన్నీ ఖాళీ బూడిద అయినట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో దాచుకున్న 80 వేల రూపాయలు విలువైన వస్తువులు రిఫ్రిజిరేటర్ టీవీ బీరువా వంట సామాగ్రి దగ్ధమైనట్లు తెలిపారు. సుమారుగా లక్ష యాభై వేల వరకు నష్టం జరిగి ఉండవచ్చు అని పేర్కొన్నారు. అధికారులు ఆదుకొని న్యాయం చేయాలని కోరారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై వృద్దురాలు మృతి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై వృద్ధురాలు మృతి చెందిన సంఘటన ఆదివారం కుల్కచర్ల మండలం పరిధిలోని చెరువు ముందలి తండా (కే)లో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం... చెరువు ముందలి తండాకు చెందిన మూడవత్ మాణిక్యమ్మ (68) వీరి ఇంటి పక్కన ప్రకాష్ అనే వ్యక్తి పెళ్లి ఉండటంతో మాణిక్యమ్మ



మృతి చెందిన మాణిక్యమ్మ

ఇంటి నుండి కిటికీ గ్రిల్స్ ను తాకుతూ కరెంటు వేసుకున్నారు. మాణిక్యమ్మ ఉదయం 3 గంటల ప్రాంతంలో బయటికి వెళ్లేందుకు గ్రిల్స్ సహాయం తీసుకోవడంతో కరెంట్ షాట్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుడు గోవింద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీశైలం తెలిపారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
18 డిసెంబరు 2023

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**సిఐ రామ్ లాల్**



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 30వ తేదీ వరకు ఉన్నందున మక్తల్ సర్కిల్ పరిధిలోని బాధితులు రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు, భూ తగాదా, చిట్‌ఫండ్, రోడ్డు ప్రమాద, వివాహ, కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులకు సంబంధించి డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు, మరియు వివిధ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ లాల్ తెలిపారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, రాజీమార్గమే రాజమార్గమని సిఐ గారు పేర్కొన్నారు. లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరుగకుండా కేసులు పరిష్కారం చేసుకోవాలని సిఐ సూచించారు. క్షణికావేశంలో భార్యాభర్తల మధ్య అన్నదమ్ముల మధ్య జరిగిన వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, అలాగే ఒకే గ్రామంలో నివాసం ఉండేవారు కేసులతో గొడవలు పెంచుకోవద్దని రాజీమార్గం ద్వారా సఖ్యతగా ఉండాలని, జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సిఐ రామ్ లాల్ కోరారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో అక్షర స్కూల్ ముందు రజక తిమ్మప్ప గోవిందమ్మ నివాసము ఉండేవారు వారి వృత్తి ధోబి ఇస్త్రీ పనిచేసుకుంటూ కుటుంబం నడిచేవారు ఇంటి పక్కనే కొత్తగా ఇల్లు నిర్మాణం చేసుకున్న క్రమంలో నీరు క్యూరింగ్ చేయడానికి తెల్లవారుజామున యుగంధర్ నీరు పట్టడానికి వెళ్ళాడు విద్యుత్ సరఫరా చూసుకోకుండా కలెక్షన్ తీసే క్రమంలో విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు స్థానికులు కలిగచేసుకుని హాస్పిటల్ కి తీసుకు వెళ్లిన డాక్టర్లు చనిపోయినట్లు గుర్తించడంతో చేసేదేం లేక ఇంటికి తీసుకొచ్చారు కుటుంబ సభ్యులు కాలనీవాసులు 32 ఏళ్ల యువకుడు రోజు కళ్ళముందే తిరగడుతూ అకస్మాత్తుగా విద్యుత్ షాక్కు గురై చనిపోవడంతో కుటుంబ సభ్యులకు కాలనీవాసులు దిగ్భ్రాంతికి గురై మృతుని ఇంటి ముందు తల్లిదండ్రులు ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో రోదనలు మిన్నంటాయి చాకలి తిమ్మప్ప గోవిందములకు ఇద్దరు కుమారులు ఒక కూతురు కూతురు మృతుడు పెద్ద కుమారునికి పెళ్లి చేసి మూడు సంవత్సరాలు అయినది ఇద్దరు చిన్న పిల్లలు కావడంతో ప్రభుత్వపరంగా కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుచున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం




కల్వకుర్తి మేజర్ న్యూస్ : కల్వకుర్తి మున్సిపాలిటీలోని 17వ వార్డు కు చెందిన క్రిష్ణమ్మ అనే మహిళ మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మృతురాలి నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, కుటుంబానికి అండగా ఉంటామని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు, ఆయన వెంట కౌన్సిలర్ ఎజాస్, రాంసాగర్ తదితరులు ఉన్నారు.

## పుట్టపల్లిలో పోచమ్మ తల్లి దేవాలయం, బొడ్రాయి ప్రతిష్టాపన

### కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్







**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయం, బొడ్రాయి ప్రతిష్టాపన, మహోత్సవ ఉత్సవాల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, మరియు పుట్టపల్లి నాయకులు, కౌకుంట్ల మండల నాయకులు, పుట్టపల్లి గ్రామస్తులు ,మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపల్లి లో పోచమ్మ, బొడ్రాయి,

### విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు



కౌకుంట్ల మేజర్ న్యూస్: కౌకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి గ్రామంలో పోచమ్మ, బొడ్రాయి, ప్రతిష్ట మహోత్సవ ఉత్సవాల్లో పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గ బిజెపి నాయకులు, కొండా ప్రశాంత్ రెడ్డి,పుట్టపల్లి నాయకులు,కౌకుంట్ల మండల, దేవరకద్ర మండల నాయకులు, పుట్టపల్లి గ్రామస్తులు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భవద్గీత కంఠస్థ పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన

### శ్రీ సాయి సరస్వతి విద్యార్థిని మధుస్విని



ధన్వాడ మేజర్ న్యూస్ : విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర స్థాయి భవద్గీత కంఠస్థ పోటీల్లో ప్రాథమిక నందు ప్రథమ బహుమతి ధన్వాడ మండల కేంద్రంలోని శ్రీ సాయి సరస్వతి విద్యార్థిని కుమారి మధుస్విని భారతీయ విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి గుమ్మాల సత్యం కరకముల చేత బహుమతి పొందడం జరిగిందని కరస్పాండెంట్ మరాఠీ నారాయణ తెలిపారు. ప్రథమ బహుమతి పొందడం చే గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేశారు.

## అంకారం ఓడింది...ఆత్మ గౌరవం గెలిచింది.

### - బినామీ పేర్లతో వందల కోట్ల కు అవినీతి కి పాల్పడ్డా మాజీ మంత్రి.

### భూ కబ్జాలపై సమగ్ర విచారణ జరిపిస్తాం.



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి నియోజకవర్గంలో ఆత్మగౌరవానికి అహంకారానికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆత్మగౌరవానికి పట్టం కట్టారని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి ట కేంద్రంలోని ఎమ్మెల్యే అధికార నివాసం ఎమ్మెల్యే క్యాంపుకార్యకాలాపాలను ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి ప్రారంభించారు.తూడీక మేఘా రెడ్డి దంపతులు శాస్త్రపేతంగా,పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నియోజకవర్గం లో ఐదు సంవత్సరాలలో అభివృద్ధి మాటున అవినీతి,భూకబ్జా పై విచారణ జరిపి దుర్వినియోగమైన ప్రజాధనాన్ని ప్రజలకు పంచుతామన్నారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన బినామీ వ్యక్తుల పేర్ల పై దాదాపు వందల కోట్ల రూపాయలు అవినీతి కి పాల్పడ్డారని విమర్శించారు.వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులలో అవినీతి నీ విచారణ జరిపి బట్టబయలు చేస్తామన్నారు.బీఅర్ఎస్ ప్రభుత్వం రిటర్న్ గిఫ్ట్ లకు సిద్ధంగా ఉండాలన్నారు.వనపర్తి నియోజకవర్గం ప్రజలు అహంకార నాయకులకు కర్రు కాల్చి వాత పెట్టినట్టుగా ప్రజా తీర్పు ఇచ్చారన్నారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ను ప్రజా భవన్ గా నామకారణం చేస్తున్నామని తెలిపారు.ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ,ప్రతి వారం ప్రజా భవన్ లో ప్రజల సమస్యలను పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని,ప్రతి,వార్డులో,గ్రామం లో గుడ్ మార్నింగ్ వనపర్తి పేరు పై పర్యటించి ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి పనులను చేపడతామన్నారు. ఈ సమావేశం లో లక్కాకుల సతీష్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతయ్య,మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు శంకర్ ప్రసాద్, బ్రహ్మ చారి, లతీఫ్,కౌన్సిలర్ సత్యం సాగర్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## మఖ్తల్ లో నూతన శకం ఆరంభం

### ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకి వాకిటి శ్రీహరి అడుగు, ఘనంగా గణపతి పూజ, లక్ష్మీ పూజ



**మక్తల్,రూలర్ మెజర్ న్యూస్:** మఖ్తల్ నియోజకవర్గంలో నూతన శకం ఆరంభమైంది. మఖ్తల్ నియోజకవర్గ చరిత్రలో తొలిసారిగా మఖ్తల్ పట్టణానికి చెందిన వాకిటి శ్రీహరి... ఎమ్మెల్యే గా చరిత్ర సృష్టించగా... ఆదివారం గణపతి పూజ, లక్ష్మీ పూజ, హోమం నిర్వహించి సతీసమేతంగా క్యాంప్ కార్యాలయంలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలకు చెందిన నేతలు, కార్యకర్తలు తరలివచ్చి, ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపారు. వాకిటి శ్రీహరి నేతృత్వంలో మఖ్తల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మఖ్తల్ నియోజకవర్గంకు త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణ లో స్థానం దక్కి... వాకిటి శ్రీహరి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేతలు జడ్పీ చైర్ పర్సన్ వనజా ఆంజనేయులు గౌడ్, నేతలు లక్ష్మారెడ్డి,ఌగోపాల్ రెడ్డి, కోళ్ళ వెంకటేష్, గణేశ్ కుమార్, రాజప్పగౌడ ,ఆనంద్ గౌడ్, చెన్నయ్య సాగర్, ఎ.రవికుమార్, కావలి శ్రీహరి, రవికుమార్, కావలి రాజేందర్, నూరుద్దీన్ , ఫయాజ్, కల్లూరి గోవర్ధన్, ఓబ్లేశ్, మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మహా పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జీయంఆర్ మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని ఆదివారం నాడు అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసినటువంటి హరిహర పుత్ర అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించరు.అనంతరం అయ్యప్ప స్వామి భక్తులు గురు స్వాములు వారికి సలువుతో సత్కరించి సన్మానించారు.అదేవిధంగా మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు కలిసి వారిని షలువతో సత్కరించి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు హరిహరపుత్ర అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో దేవరకద్ర అంతా మారు మ్రోగే విధంగా. అయ్యప్ప స్వామి భక్తులు నిర్వహించారు. మహా పడి పూజకు భక్తులు ప్రజలు వచ్చినవారికి తీర్థ ప్రసాదాలను అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు...

## జూపల్లిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ఎక్సయిజ్ శాఖ మంత్రిగా నియమితులైన జూపల్లి కృష్ణారావు ను ఆదివారం వీపనగండ్ల మండల నాయకులు. మత్స్య సహకార సంగం నాయకులు కలిశారు. హైదరాబాద్ లోని జూపల్లి నివాసంలో కలిసిన వారు మంత్రికి పుష్పగుచం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో గ్రామాలలో పర్యటించి గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కరంతో పాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. జూపల్లిని కలిసిన వారిలో వీపనగండ్ల మండల పార్టీ నాయకులు. మత్స్య సంఘం నాయకులు ఉన్నారు.

## కౌకుంట్ల మండలంలో అయోధ్య శ్రీరాములవారి పూజిత అక్షింతల వితరణ మహోత్సవ కార్యక్రమం



కౌకుంట్ల మేజర్ న్యూస్: కౌకుంట్ల మండలంలో అయోధ్య శ్రీరాముల వారి అక్షింతల వితరణ మహోత్సవ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాల కల ఎంతోమంది హిందువులు అయోధ్య భూమిని ముద్దాడుతూ, రాములవారి అక్షింతలు ఆదివారం సాయంత్రం కౌకుంట్ల శివలయం నుండి చెన్నకేశవ స్వామి ఆలయం వరకు అయోధ్య శ్రీరాముల వారి పూజిత అక్షింతలు వితరణ మహోత్సవ కార్యక్రమం ఊరేగింపుగా, భజన మండలి తో రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు , గ్రామ పెద్దలు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మాఫియా అంతా నా కను సన్నలలో నడవాలి

- ఎవరు అడ్డు వచ్చినా నేను చూసుకుంటా
- గట్టుగుట్ట నదిలో ఉన్న ఇసుక నేను చెప్పిన వారే మాఫియాలో అడుగు పెట్టాలి
- ర్యాలంపాడు నుండి అల్లంపూర్ వరకు చెలరేగిపోతున్న మాఫియా
- ఏ అధికారులు అడ్డు వచ్చిన మా కను సైగలలో నడవాలి
- అడ్డు వచ్చిన విలేకరులపై అడ్డంగా కేసులు నమోదు చేయిస్తాం
- ఆన్లైన్ పేరుతో ఇసుక దోపిడీ







**అల్లంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలోని అల్లంపూర్ మండలంలో వివిధ కుంభకోణాలతో మాఫియా అడ్డంగా అడ్డదారులు తొక్కుతూ అక్రమ సంపాదన ధ్యేయంగా మండలంలో రెచ్చిపోతున్నారు. ఈ మాఫియా కు ఏ అధికారులు అడ్డు అదుపు లేకుండా అడ్డం రాకుండా నేను చూసుకుంటానని మండలంలోని ఓ గ్రామానికి చెందిన మాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోతుంది. అడ్డంగా అక్రమ సంపాదన ధ్యేయంగా ఎంచుకున్న మాఫియా అడ్డదారులు తొక్కుతూ ఎవరు అడ్డం రాకుండా మారుమూల గ్రామాలలో చెలరేగిపోయి నియోజకవర్గ కేంద్రంలోకి మాఫియా విచ్చలవిడిగా చదవడం ఏర్పాటు చేసుకున్నది. రాత్రి పగలు అనే తేడా లేకుండా గుట్టలు గట్లు, నదిలో ఉన్న ఇసుకను సైతం వదలకుండా అక్రమంగా దోచేస్తున్నారని మాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోతుంది. ఈ మాఫియా జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎక్కువగా అక్రమ సంపాదనకు ధ్యేయంగా చెలరేగిపోతున్నడంతో అటు అధికారులు ఇటు మీడియా అక్రమ మాఫియాకు బెంబేలెత్తుతున్నారు. ఎవరు అడ్డు వచ్చినా అక్రమంగా రాజకీయ పలుకుబడితో గట్లు గుట్టలు నదిలో ఉన్న ఇసుకను ఏదేచ్ఛగా దోచేస్తుండడంతో రాజకీయ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్న మాఫియాకు అధికారులు మీడియా ముందుకు వెళ్లాలన్న భయభ్రాంతులకు గురవుతున్నారు. గట్లు గుట్ట ఇసుకను దోచేస్తున్న మాఫియా... అల్లంపూర్ మండల కేంద్రంలోని తుంగభద్ర నది లో ఉన్న ఇసుకను ర్యాలంపాడు గ్రామ శివారులోని ఉన్న సర్వే నంబర్ 74 లో ఉన్న ఎర్రమట్టిని చెలరేగిపోతున్న మాఫియా తమ ఆగడాలతో వారికి ఉన్న రాజకీయ పలుకుబడితో అధికారులను మీడియాను భయభ్రాంతులకు గురిచేసి యదేచ్ఛగా అక్రమ సంపాదన ధ్యేయంగా వాటిని దోచేస్తూ తమ ఆగడాలతో లక్షల సంపాదన ధ్యేయంగా ఎంచుకొని ముందుకు వెళ్తున్నారు. వీరి అక్రమ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు కొంతమంది అధికారులు మీడియా ముందుకు వెళ్లిన వారికి రాజకీయ నాయకుల అండదండలతో తమ స్వలాభన్న కొరకు వారిపై ఒత్తిడి తెచ్చి గట్లు, గుట్టలు నదిలో ఉన్న ఇసుకను ఏదేచ్ఛగా దోచేస్తున్నారు. ఈ మాఫియాకు నాయకుడు ఎవరు?... మండలంలోని సులరేగిపోతున్న గట్లు గుట్టలు ఇసుక మాఫియాకు మండలంలోని ఓ నాయకుడు తన ఆగడాలతో అక్రమంగా సంపాదన దేయంగా ఎంచుకొని తన కను సైగలోనే మూడు పువ్వులు ఆరు కాయలుగా ప్రతిరోజు మాఫియాను నిర్వర్తిస్తున్నాడు. అల్లంపూర్ మండలంలోని తుంగభద్ర నది అవతలి గ్రామమైన ర్యాలంపాడు సుల్తానాపురం గ్రామానికి చెందిన ఓ మాఫియా నాయకుడు తన ముఠాను ఏర్పాటు చేసుకొని అవతలి గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 74 లో ఉన్న గుట్టను తవ్విస్తూ తనకున్న అండదళం కండబలం డబ్బు బలంతో మాఫియాను ఏర్పాటు చేసుకొని అటు గట్టును గుట్టలను ఇటు తుంగభద్రా నదిలో ఉన్న ఉస్కను అల్లంపూర్ లోని ఉన్న కొంతమంది మాఫియా నాయకులను తన చెప్పుచేతులలో పెట్టుకుని ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా రాత్రి పగలు అనే తేడా లేకుండా మాఫిను నిర్వర్తిస్తూ ఉన్నాడు. ఎవరైనా అధికారులు చర్యలు తీసుకోవాలన్న మీడియా సమజానికి తెలియచేయాలన్న ఈ మాఫియా ఆగడాలకు బెంబేలెక్కుతున్నారు. ఇలా చెలరేగిపోతున్న మాఫియాకు రాజకీయ నాయకులు తమ స్వలాభం కొరకు మాఫియాను అడ్డం పెట్టుకుని గట్లుగుట్టలు ఇసుకను దోచేపిస్తూ ఉన్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. గట్లుగుట్టలు ఇసుకను దోచేస్తున్న మాఫియా తెలంగాణ ప్రాంతానికి చెందిన సంపదను రాత్రి సమయంలో నందికొట్కూర్ బ్రాహ్మణ కొట్కూర్ ఆత్మకూర్ ప్రాంతాలకు ఎర్రమట్టి ఇసుకను రాత్రి సమయంలో ఏదేచ్ఛగా మాఫియా కను సైగలలోనే తరలిపోతుండడం ఎంతో విచిత్రం. మాఫియా కను సైగలలో మైనింగ్ అధికారుల అండ దండాలు?... జోగులాంబ గద్వాల జిల్లాలోని అల్లంపూర్ మండలం ర్యాలంపాడు సర్వే నంబర్ 74 గ్రామ శివారులోని ఉన్న ఎర్రమట్టి, తుంగభద్రా నదిలో ఉన్న మూసుకొని ఈ మాఫియా అక్రమ సంపాదన ధ్యేయంగా ఎంచుకొని తరలిస్తున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని నెలల నుండి జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన మైనింగ్ సిబ్బంది ఆన్లైన్ చేసుకున్న వారికి తీసుకొని తరలిస్తామని మన వాహనం మన ఇసుక అనే పేరుతో సిబ్బంది ఈ మాఫియాతో చేతులు కలిపి ఎర్ర మట్టిని నదిలో ఉన్న ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపణలు మైనింగ్ అధికారులపై దండిగా వెల్లువెత్తుతున్నాయి. అల్లంపూర్ ఉండవెల్లి గ్రామాలలోని ప్రజలు ఆన్లైన్లో ఇసుక కొరకు డబ్బులు చెల్లించిన అట్టి ఇసుక ముందుగా ఈ మండలాల్లోని గ్రామాల ప్రజలకు ఆన్లైన్లో నమోదు చేసుకున్న వారికి చేరకుండా అట్టి వారిని చూపుతూ మరొక వ్యక్తికి ఎక్కువ డబ్బులు ఇచ్చేవారికి ఇసుకను వదలడం జరుగుతుందని ఆన్లైన్లో నమోదు చేసుకున్న ఇసుక లబ్ధిదారులు చాలా సందర్భాలలో మైనింగ్ సిబ్బందిపై మండి పడుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మాఫియా... అల్లంపూర్ మండలం లోని ఉన్న ప్రభుత్వ సొమ్మును ఈ మాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోయి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాయని సందర్భం అల్లంపూరు ర్యాలంపాడు సుల్తానాపురం గ్రామాలలో ప్రజలు విచ్చలవిడిగా చర్చించుకుంటున్నారు. ఈ మాఫియాకు రాజకీయ నాయకులు అండదండలు ఉండడంతో అటు అధికారులను ఇటు మీడియాను భయభ్రాంతులకు గురి చేస్తూ మా మాఫియాకు ఎవరు అడ్డు ఉండకూడదని అల్లంపూర్ లోని కొంతమంది అక్రమంగా తన మాఫియాను ఏర్పాటు చేసుకొని తమ ఆగడాలను నిర్వర్తిస్తున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. ర్యాలంపాడు సుల్తానాపురం గ్రామాలలో ఉన్న ఈ మాఫియా నాయకులు తాము చెప్పిందే వేదంగా తమ నిర్వాకంను ఏర్పాటు చేసుకొని అక్రమ సంపాదన ధ్యేయంగా ముందుకు వెళుతున్నారు.విచారణ చేసి కేసు నమోదు చేస్తాం తాసిల్దార్ మంజుల...ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు అక్రమంగా ఇసుక ఎర్రమటిని తరలించే వారిపై నిఘా ఏర్పాటు చేసి పట్టుకుంటామని అన్నారు. రేపటినుండి ప్రత్యేకంగా తుంగభద్రా నది నుండి అక్రమంగా ఇసుకను తరలించకుండా సిబ్బందిని ఏర్పాటు చేస్తాం.

# అయోధ్య శ్రీరాముని అక్షంతలు ఊరేగింపు



**మూసాపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఆదివారం అయోధ్య శ్రీరాముని అక్షంతలు గ్రామానికి వచ్చిన సందర్భంగా ఘనంగా మంగళ వాయిద్యాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు జనవరి 22న జరిగే శ్రీరామ ప్రతిష్ట లో భాగంగా అయోధ్య నుండి గ్రామ గ్రామాలకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అక్షింతలు తీసుకొచ్చారు ఆదివారం అయోధ్య నుండి తీసుకువచ్చిన అక్షంతలు తో పాటు కలిసాని ఊరేగింపుగా బస్టాండ్ నుండి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వరకు భజన భజంత్రీలతో భజన సంగీత కీర్తనలతో తీసుకువెళ్లి శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయంలో ఉంచామని విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలిపారు జనవరి ఒకటో తారీకు నుండి 15వ తారీఖు వరకు మండలంలో అన్ని గ్రామాలలో ఇంటింటికి అక్షింతలను వితరణ చేయడం జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ నాయకులు అన్నారు కార్యక్రమంలో గ్రామ విశ్వహిందూ పరిషత్ నాయకులు ముచ్చర్ల యాదయ్య, ఎన్ తిరుపతయ గౌడ్, ముచ్చర్ల శ్రీనివాసులు, కురుమూర్తి ,కండక్టర్ నారాయణ, వడ్ల సుధాకర్, శరత్ చంద్ర గౌడ్, వెంకట్ రాములు గౌడ్, నాగిశెట్టి గణేష్ ,మహిళా భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పురవీధుల గుండా ఊరేగిన అయ్యప్ప స్వామి పల్లకి సేవ

- నేడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ
- అతిరథ మహారతులందరూ హాజరు

## అన్నదాన ప్రభునుదర్శించుకోన్ను భక్తులు

కుల్కచర్ల మేజర్ న్యూస్(డిసెంబర్17):అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప అయ్యం గారయ్యావే శరణమయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్పస్వామి దీక్ష చేపట్టిన స్వాములుఅయ్యప్ప స్వామి పల్లకి సేవను అత్యంత భక్తి శ్రద్ధలతో ఊరేగింపులు నిర్వహించారు.మండల కేంద్రంలోని అయ్యప్ప కొండ నుండి మైలమ్మ చెరువుల దగ్గర ఉన్న హనుమాన్ దేవాలయం వరకు అయ్యప్ప స్వామి పల్లకి సేవను ఊరేగింపును నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో కేరళ వైద్యాలతో,మేళా తాళాలతో డప్పుల వాయిద్యాలతో అయ్యప్ప స్వామి పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పల్లకి సేవతో పాటుమైలమ్మ చెరువులోని నీటితో నిండిన కలశాన్ని తీసుకువచ్చి



వైభవంగా అయ్యప్ప స్వామి పల్లకి సేవ

నేడు నిర్వహించే అయ్యప్ప స్వామి మహా పడిపూజ లోకలశం నీటితో అయ్యప్ప స్వామిని అభిషేకిస్తారు.అనంతరం అయ్యప్ప స్వామి మహా పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.ఈ పల్లకి సేవా కార్యక్రమంలో అయ్యప్పసేవాసమితి గురుస్వాములు, అయ్యప్పస్వామిదీక్షస్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో వైభవంగా జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ

- పట్నం ఫ్యామిలీ అధ్వర్యంలో ఘనంగా జరిగిన పూజ
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న స్వాములు, నేతలు, మహిళలు



పూజ కార్యక్రమంలొ పాల్గొన్న పట్నం ఫ్యామిలీ

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః తాండూరు పట్టణంలోనీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నాడు మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేంద ర్ రెడ్డి ఫ్యామిలీ అధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం ఎంతో ఘనంగా వైబవంగా జరిగింది. ప్రతి ఏడాది మాదిరిగా ఈ సరి కూడా అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమంను పట్నం ఫ్యామిలీ ఘనంగా ఏర్పాటు చేశారు. ఉద యం నుంచి సాయంత్రం వరకు అయ్యప్ప స్వామి నామ శ్వరణంతొ బాజన, కీర్తనలతో స్వాములు భారీ ఎత్తున పాల్గోన్నారు. ఈ పూజ కార్యక్రమంకు తాండూ రు పట్టణంతో పాటు సెగ్మెంట్‌లోనీ వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు, అయ్యప్ప స్వాములు పాల్గోన్నారు. ఈ పూజకార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, అయన సతీమణి అయిన వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, వారి కుమారుడైన రినిశ్ రెడ్డి, కూతురు అల్లుడు మనీషా హిమదిఫ్ రెడ్డిలతొ పాటు వివిధ పార్టీ లకూ చెందిన సీనియర్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం రావు, రవి గౌడ్, సురేందర్ రెడ్డి, బలేస్వర్ గుప్తా, సిద్రాల శ్రీనివాస్, నారాయణ రెడ్డి, నర్సింహులు, మున్సిపల్ ఛైర్మన్ స్వప్న, పలువురు కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం

## మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి



షామీర్పేట మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః
ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీ యం అని తూముకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం మున్సిపల్ పరిధిలోని 14వ, వార్డు యెలిగలగూడ లో మోర లక్ష్మీనరసింహ జ్ఞాపకార్థం వారి కుమారుడు మోర దీపక్ ఆధ్వర్యంలో మేడ్చల్ ఉషోదయ లేసర్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.సుమారు 150 మందికి కంటి వైద్య పరీక్షలు చేసుకొన్నా రు,వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అవసరం ఐన వారికి త్వరలోనే ఉచితంగా కళ్ళ అద్దాలు పంపిణీ చేస్తామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ 14 వ, వార్డు కౌన్సిలర్ కోడిమెల ఉమా ఆంజనేయులు, ఆసుపత్రి వైద్యుడు డాక్టర్: సుమన్, సిబ్బంది పరుశురామ్, విజయ్, పూజశ్రీ, స్థానికులు మోర సత్యనారాయణ, మోర మహేష్, మోర బాలకృష్ణ, మోర భాను, మోర మల్లేష్, మోర దశరథ్, మోర నర్సింహ, మోర హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డిని సన్మానించిన సీపియస్ సంఘం నాయకులు



ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని సన్మానిస్తున్న సిపిఎస్ సంఘం నాయకులు

పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః గత ఎన్నో ఏళ్లుగా ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న పాత పెన్షన్ విధానం అమలు గురించి అసెంబ్లీలో ప్రతిపాదన తెచ్చి తప్పక అమలు జరిగేలా చూస్తామని ప్రకటించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమ్మోహన్ రెడ్డినీ ఆదివారం సిపిఎస్ సంఘం నాయకులు పరిగి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా సీపియస్ సంఘ నాయకులు చంద్రకాంత్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా పాత పెన్షన్ సాధన కోసం ఎన్నో రకాల పోరాటాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల సిపిఎస్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, నరసిం హ రాజు, లక్ష్మీనరసింలు, యాదగిరి గౌడ్, సుధాకర్, భీమయ్య, శ్రీనివాస్, మల్లే శం మరియు కుల్కచర్ల, దోమకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిఆర్టియు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః
కుల్కచర్ల మండలం పరిధిలోని కాముని పల్లి గ్రామంలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన సురేష్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర పిఆర్టియు శాఖ నుండి మంజూరు చేయబడిన లక్ష రూపాయల చెక్కుని జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్, మండల శాఖ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సభ్యత్వం ఉన్న ఉపాధ్యాయులకు పిఆర్టియు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల అసోసియేట్ అధ్యక్షులు పరందాములు, రాష్ట్ర నాయకులు పెంటయ్య, నర్సింలు, వెంకటయ్య, కుల్కచర్ల మండల శాఖ అధ్యక్షులు వెంకటేష్, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్, చౌడపుర్ అధ్యక్షులు గులాం, మండల నాయకులు శేకర్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17)ః తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌ని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వికారాబాద్ ప్రాంతానికి చెందిన ప్రసాద్ కుమార్‌ని స్పీకర్‌గా ఎంపిక చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని కోరారు. స్పీకర్‌ను కలిసి వారిలో విడిడిఎఫ్ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు రాంరెడ్డి, విజయ్ కుమార్, సుజిత్ తదితరులు ఉన్నారు.

# నేడు కొడంగల్‌లో ముస్లిం మహిళలకు ఇస్తేమా



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 17): కొడంగల్ పట్టణంలోని తాండూర్ రోడ్డులో గల ఉర్దూ ఘర్ (షాదిఖానా)లో ముస్లిం మహిళల కోసం సోమవారం ఇస్తేమా ఏర్పాటు చేయడం జరిగిందని మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఇస్తేమా కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ రిజ్వాన్ జరీన్, ఆదిబ ఆఫ్రీన్, సోబియా సహెర్, అఫ్రీన్ సిద్దిఖీ, అమీజాఫ్షీన్‌లు పాల్గొంటారని తెలిపారు. ఇస్తేమా (సమావేశం)లో సమాజంలో మంచి, చెడులు తదితర అంశాలపై వివరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కొడంగల్ మండలంలోని ముస్లిం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మహిళల కోసం భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు నయిమ్ రహీం, యూసుఫ్, షాకీర్‌ఖాద్రీ, సయ్యద్ మునీర్ ఖాద్రీ, షేక్ అహ్మద్, ఆసిఫ్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

# వినియోగదారుల ఫోరం రాష్ట్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా యం.వెంకటేశం



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 17): కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన యం.వెంకటేశంను తెలంగాణ వినియోగదారుల ఫోరం రాష్ట్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. ఆదివారం జాతీయ వినియోగదారుల ఫోరం వైస్ ప్రసిడెంట్ బి.పూర్ణచందర్‌గౌడ్ ఆధ్వర్యంలో తనను రాష్ట్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినట్లు యం.వెంకటేశం తెలిపారు.

## కొర్రెముల చైతన్య నగర్ కాలనీ అసోసియేషన్

# నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



కాలనీ నూతన అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 17) : కాలనీ అభివృద్ధి కోసం నూతన అసోసియేషన్ కార్యవర్గం నిరంతరం కృషి చేస్తుదని నూతన అధ్యక్షుడు మాధవ రావు తెలిపారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామ పరిధిలోని చైతన్య నగర్ కాలనీ అసోసియేషన్ కార్యవర్గం సమావేశంలో అధివారం అధ్యక్షుడిగా మాధవ రావు, ఉపాధ్యక్షుడిగా శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్‌లను అసోసియేష న్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడు తూ కాలనీ వాసులను ఐక్యపరుస్తూ మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణలో ముందుకు సాగుతామని తెలిపారు. ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నికకు సహకరించిన సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
18 డిసెంబరు 2023

## పీజీ సెంటర్ కొల్లాపూర్ లో జాతీయ సదస్సు

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పీజీ సెంటర్ కొల్లాపూర్ లో 18 మరియు 19 తేదీలలో సోషల్ వర్క్ విభాగం వారి ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణలో మానసిక సామాజిక చేయూత అందించడంలో సంఘ సేవకుని పాత్ర అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మార్క్ పోలోనీయస్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ మరియు టూరిజం, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రివ జూపల్లి కృష్ణారావు, మరియు పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ పాలమూరు యూనివర్సిటీ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గిరిజ మంగతాయారు, పాల్గొంటారని అన్నారు.కార్యక్రమ కన్వీనర్ గా దేవరాజు వ్యవహరించనున్నారని తెలిపారు .దీంతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రొఫెసర్లు పరిశోధక విద్యార్థులు మరియు విద్యార్థులు పత్ర సమర్పణ చేస్తారని తెలిపారు . కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. కార్యృక్రమానికి ఎర్త్ సీవీఆర్ ఫౌండేషన్ న్యూఢిల్లీ మరియు రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూల్ వారు సహకారం అందించనున్నారని తెలిపారు.

## పుట్టపల్లి లో పోచమ్మ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి గ్రామంలో పోచమ్మ, బొడ్రాయి, ప్రతిష్ట మహెూత్సవ ఉత్సవాల్లో పాల్గొన్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,జడ్పిటిసి అన్నపూర్ణ శ్రీకాంత్ , వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి , ఎంపీటీసీ క్రిష్టన్న,పుట్టపల్లి సర్పంచ్ శ్రీనివాసరావు , సామాజికవేత షేక్ అబ్దుల్ జాంగిర్ ,వివిధ గ్రామాల సర్పంచ్లు,కౌకుంట్ల మండల, దేవరకద్ర మండల నాయకులు, పుట్టపల్లి గ్రామస్తులు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరము మార్గశిర శుక్ల షష్టి తేదీ 18-12-2023 సోమవారం ఉదయం గం.10-20 ని.లకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో శ్రీ శ్రీ శ్రీ వల్లీ, దేవసేనలతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కళ్యాణ మహెూత్సవం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం, ఎర్రగడ్డ, నందు అదే రోజు ఉదయం 9 గంటలకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ భూదానం సుబ్బారావు స్వగృహం, శ్రీనగర్ కాలనీ నుండి మేళ తాళలతో, కోలాటాలు, భజనలతో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, పల్లకీ సేవ ఉంటుంది.కావున భక్తులు పై కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మనవి.

## ధన్వాడ లో అయ్యప్ప మహాపడిపూజా

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు హరిహర పుత్రుడు అయినటువంటి అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమం నేడు జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని గురు స్వాములు అయినటువంటి డాక్టర్ వేణుగోపాల్ గురు స్వామి, ఉమేష్ గురుస్వామి, గోవర్ధన్ గౌడ్ గురు స్వామి, మల్లేష్ గౌడ్ గురు స్వామి, వల్కే ఆనంద ముదిరాజ్ గురుస్వామి, నీరటి రాఘవేందర్ నాయుడు గురుస్వామి, రాజు యాదవ్ గురుస్వామి తెలిపారు.

## ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎన్నోని పల్లి గ్రామపంచాయతీ నూతన భవనం




**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం లోనిపల్లి యమ్నోని పల్లి గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉన్నది. ఇది గ్రామపంచాయతీ 20 లక్షలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా మంజూరు అయిందని గ్రామ సర్పంచ్ కావలి సచిన్ భారతి ముదిరాజ్ తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ..

### పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..



**వెల్దండ :** వెల్దండ మండల కేంద్ర సమీపంలో ఉన్న యెన్నమ్స్ హాస్పిటల్ ఆవరణలో ఆదివారం అయ్యప్ప మహాపడి పూజ మహెూత్సవ కార్యక్రమాన్ని యెన్నమ్స్ హాస్పిటల్ చైర్మన్, కత్తి స్వామి యెన్నం హరికాంత్ రెడ్డి, కన్నె స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతో కళాభిషేకం, పదునేనిమిది మెట్లతో నిర్వహించి ఎంతో వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, సి డబ్ల్యూ సి ఆహ్వానితులు వంశీ చందర్ రెడ్డి. రాష్ట్ర పుడ్ కార్పోరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వెల్దండ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి. సింగిల్ విండో వైస్ చైర్మన్. సంజీవ్ యాదవ్. కమెల సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్. యెన్నం అంజన్ రెడ్డి.మట్ట వెంకటయ్య గౌడ్. మోతిలాల్ నాయక్. గురు స్వా ములు. విష్ణు గురుస్వామి. శ్రీను గురు స్వామి. స్వాములు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక మేనిఫెస్టో అమలు చేయాలి

### - సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి




**పాలమూరు మేజర్ న్యూస్ :** కార్మిక మేనిఫెస్టో అమలు చేయాలని సిఐటి యు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ సంఘం జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధానంగా స్కీం వర్కర్లైన అంగన్వాడీ, ఆశ ,మధ్యాహ్నం భోజనము, వివోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు పెంచాలని, మునిసిపల్, గ్రామపంచాయతీ హమాలి, భవన నిర్మాణ కార్మికులు, ట్రాన్స్పోర్ట్ తదితర కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆమె కోరారు .బీ ఆర్ఎస్ పాలనల్లో విసిగి వేసారిన కార్మికులు కాంగ్రెస్కు పట్టం కట్టారని, వారి ఆశల నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం సంతోషకరమని ,జిల్లా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని కోరారు సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీ, మున్సిపల్, హమాలీ బిల్డింగు బీడీ తదితర కార్మికుల సమస్యలు పెండింగ్ జీతాలు పర్మనెంట్ తదితర వాటికోసం నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని, పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికుల సమస్యల పట్ల 73 షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్స్ క్రింద పనిచేస్తున్న కార్మికుల వేతనాలు సవరించి నూతన జీవోలు విడుదల చేయాలని పారిశ్రామిక ప్రాంతంలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిఐటియు అధ్యక్షులు దీ ప్లా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు సత్తయ్య ,వశ్య బేగం వర్ధగాలన్న, గోనెల రాములు, చంద్రకాంత్, రాజ్ కుమార్, కురు మూర్తి, ఫకీరయ్య, వెంకటేష్ గౌడ్ నాగయ్య పాల్గొన్నారు.

## దళిత సమస్యలపై ఐక్య పోరాటాలు

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమయ్య



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు, భూ సమస్యల పైన దళిత సంఘాలతో కలుపుకొని ఐక్య పోరాటాలు చేయాలని కెవిపిఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల కురుమయ్య అన్నారు. ఆదివారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలోజరిగిన కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశము ఆయన మాట్లాడుతూ జనవరి 3 న చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించాలని,జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగం-దళితులు అనే అంశంపై జిల్లా సెమినార్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సెమి నార్ కు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పాల్గొంటారని చెప్పారు.తెలంగాణలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రతి దళిత కుటుంబానికి ఉచిత విద్యుత్ 200 యూనిట్లు వెంటనే అమలు చేయాలని, విద్యుత్ అధికారుల వేధింపులు అరికట్టాలని వారు కోరారు. ఏపీఎస్ నాయకులు డి వెంకట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టంకర రాములు, లక్ష్మీదేవి, జిల్లా నాయకులు పాతూరు వేణు, మొగులయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వంశీచంద్ రెడ్డికి అధిష్టానం కీలక పదవి కట్టబెట్టాలి

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కీలక పదవి కట్టబెట్టాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ స్థానాన్ని వదులుకొని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి టికెట్ ను త్యాగం చేసిన గొప్ప నాయకుడు చల్లా వంశీచంద్ రెడ్డి అని ఆయన కొనియాడారు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ లో ఉన్నత పదవులు పొంది ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి అనేక సేవలు అందించారని ఆయన పేర్కొన్నారు, రాష్ట్ర, దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వంశీచంద్ రెడ్డి పాత్ర ఎంతో కీలకమన్నారు, ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీకి అత్యంత సన్నితుడుగా ఉన్న వంశీచంద్ రెడ్డికి అధిష్టానం గుర్తించి ఉన్నత పదవి ఇవ్వాలని ఆశాదీప్ రెడ్డి కోరారు, ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని ఆశాదీప్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.